

'శ్రీవిరించి'

బెంగళూర్ వెళ్ళవలసి వుంటుందని తెలిసినప్పుడే అనుకున్నాడు శేఖర్ — యీమారు 'డబుల్ డెకర్' లో ప్రయాణం చేయాలని. బృందావన్ ఎక్స్‌ప్రెస్‌ను మించింది మరొకటి లేదు, అతని దృష్టిలో చురుకుగా నడిచే రైలు; దారి పొడుగునా 'సీట్'లో నుండి కదలనక్కర్లేకుండా కాఫీ, టీ, తినగల వోపిక వుంటే ఘనపదార్థం, స్వీట్స్, కూల్ డ్రింక్స్, యింక రకరకాల పదార్థాలు !

ప్రయాణాన్ని మరింత సుఖకరం చేయడానికి 'డబుల్ డెకర్' ప్రవేశ పెట్టారని చూచాడు పేపర్లలో. మనది 'డెవలపింగ్ కంట్రీ' అయినా అత్యాధునిక సౌకర్యాలు అమర్చుకోవడంలో మనమేం తీసిపోవడంలేదు. బృందావన్ ఎక్స్‌ప్రెస్‌లోను చే బెంగుళూరుకు —మ దానుకు టెలిఫోన్ చేసి మాట్లాడగల అవకాశం కల్పిస్తామని వాగ్దానాలు కూడా చేస్తున్నారు.

తండ్రిగారి మంచి బెంగుళూరుకు వెళ్ళి పిల్లను చూచి వచ్చి వెంటనే అభిప్రాయం వ్రాయమని ఆదేశం రావడం తరువాయిగా టికెట్ కోసం 'ట్రావెల్ ఏజెంట్'కు టెలిఫోన్ చేస్తూ 'డబుల్ డెకర్'లో సీట్ సంపాదించమని చెప్పాడు.

'పైనా కిందా సార్' అని అడిగాడు ఏజన్సీ తాలూకు మనిషి.

ఒక్క క్షణం యేం జవాబు చెప్పాలో తోచలేదు శేఖర్‌కు. తరువాత 'పైన' అన్నాడు.

ట్రెయిన్ కోసం ప్లాట్‌ఫాం మీదకు రావడంతోటే పాతరకం 'బోగీ' కనిపించడంతోటే కాస్త నిరాశ అనిపించింది. కాని తనకు చోటు కేటాయించిన కంపార్ట్‌మెంట్ దగ్గరకు చేరుకునేటప్పటికి 'జేగురు' రంగులో కొత్త రకం పెట్టె ఆహ్వానిస్తూ నిలబడివుంది.

ప్లాట్‌ఫాంకు దిగువగా కిటికీలు కనిపిస్తున్నాయి.

కంపార్ట్‌మెంట్‌లో ప్రవేశించి తన 'నెంబర్' వెతుక్కుంటూ ముందుకు అడుగులువేశాడు. చిన్న చిన్న అటకలు — వాటిని చేరుకుందుకు రెండు మూడు మెట్లు సీట్లు. 'మీ తల జాగ్రత్త సుమా' అని యింగ్లీషులో నోటీస్‌లు తరచుగా కనిపించాయి

మెల్లగా లోపలకు దూరాడు

పంజరంలో యిరుక్కున్న పక్షుల్లా కూర్చున్నారు అంతా 'సింగిల్ సీట్' వున్న చోటున అయితే యీ మాట అంత 'ఉత్ప్రేక్ష' కాదు అనిపించింది

రెండు సీటు జంటగా వున్న చోట తన నెంబర్ చూచుకున్నాడు శేఖర్ బ్రీఫ్‌కేస్ ఆ సీటులో జాగ్రతగా వుంచి పక్కకు తిరిగి చేతి రుమాలుతో నుదురు తుడుచుకున్నాడు.

ఎదురుగా సీట్ వయిపు చూచాడు. ముగ్గురు కూర్చునే జాగ. ఓ మధ్యవయసు దంపతులు కూర్చున్నారు

లోపలకు వచ్చే ప్రయాణీకుల రద్దీ ఎక్కువవుతోంది. సూట్‌కేస్‌లు, భారీ ట్రంక్కు పెట్టెలు జొరబడుతున్నాయి. పోర్టర్లు 'పక్కకు తొలగండి, దారి యివ్వండి' అని పలుభాషల్లో పస్తానిస్తూ తోసుకుంటు ముందుకు పోతున్నారు.

శేఖర్ మళ్ళీ కిందకు దిగాడు.

ఇంకా అయిదు నిమిషాల విరామం వుంది.

న్యూస్ పేపర్ కోసరం అటు యిటు చూచాడు. ఎక్కడా స్టాల్ కనిపించలేదు. సిగరెట్లు, కాఫీలు, ఆటవస్తువులు యివన్నీ తోపుడు బళ్ళలో వస్తున్నాయి గాని న్యూస్ పేపరు దర్శనం కాలేదు. పత్రికల కుర్రాడు ఓ బండి తోసుకుంటూ పోవడం కనిపించింది కొద్ది దూరంలో గబగబ నడిచి ఆ బండిని పట్టుకున్నాడు. న్యూస్ పేపర్ కోసం చూస్తే లేదు ఇంగ్లీషు, హిందీ, కన్నడం పత్రికలు— పుస్తకాలు, క్రైం, రొమాన్స్ పేపర్ బాక్స్ విరివిగా వున్నాయి.

'న్యూస్ పేపర్ లేదా ?'

అడ్డంగా తల ఆడించాడు బండితాలూకు మనిషి.

'ఎక్కడ దొరుకుతుంది ?'

'నేనేం ఎంక్వయిరీ ఆఫీసు కాదు' అన్నట్టుగా ముఖం పెట్టి అతడు చేయి బారజాపి దూరంగా 'ఎంట్రెన్స్ గేట్' వంక చూపాడు.

శేఖరానికి ఉసూరు మనిపించింది. ఇప్పుడు అంత దూరం వెళ్ళిరావటానికి సమయం చాలదు తమ స్టేషన్‌కు వస్తూ వున్నప్పుడే దారిలో 'పికప్' చేసుకుంటే సరిపోయేది హడావిడిలో మరచిపోయాడు పొద్దున్నే ఇడ్లీ కాఫీలకు

వున్న 'డిమాండ్' న్యూస్ పేపర్లకు లేకపోవడం మన దేశ దౌర్భాగ్యం అనుకున్నాడు. ప్రతివాడూ తప్పనిసరిగా దినపత్రిక కొనుక్కుంటే- పేపరు కుర్రాళ్ళు బిలబిలలాడుతూ తిరుగాడుతూ వుండేవాళ్ళు !

అతను తిరిగి సీట్లోనికి వచ్చి కూర్చోవడంతోటే ఎదురుగా 'హిందూ' పేపర్ కనిపించింది ఆశగా దానివంక చూచాడు. అతని ముఖంలో 'ఆశ' కొట్టవచ్చినట్టుగా కనిపించివుంటుంది – ఎదురు ప్రయాణీకుడు 'కావాలంటే తీసుకోండి' అని అందించాడు, శేఖర్ అడగకుండానే

'థాంక్స్! పేపర్ కోసం కిందికి వెళ్ళాను, దొరకలేదు' అన్నాడు ఎపోలొజెటిక్‌గా.

'ఫరవాలేదు, చదువుకోండి' అన్నాడతను.

ట్రెయిన్ బయలుదేరిన తరువాత చాల సేపటి వరకూ పేపర్ చదువుకుంటూ వుండిపోయాడు. శనివారం అవడంవల్ల 'ఓపెన్ పేజ్'లో వచ్చిన వ్యాసాలు అభిరుచిదాయకంగా ఆలోచింపజేసేవిగా వున్నాయి. సంపాదకీయం, మిడిల్ పేజీ వ్యాసాలు సరేసరి!

చాలదూరం వెళ్ళిన తరవాత కాఫీ వస్తే తా కేకకు వులిక్కిపడి ఓ కప్పు అడిగి పుచ్చుకున్నాడు.

ఇలాంటి చోట కూడా 'బేరర్' ఎందుకట్టా బిగ్గరగా అరుస్తాడో అర్థం కాలేదు శేఖర్‌కు. బహుశ 'అలవాటు దోషం' అయి వుంటుంది.

ఎదురుగా కూర్చున్న ఆసామి కొస్త పరిచయముగా నవ్వి 'బృందావన్ డబుల్ డెకర్‌మీద మీ అభిప్రాయం యేమిటీ?' అన్నప్పుడు కొన్ని నెలల క్రితం టి. వి. లో చూచిన ఇంటర్‌వ్యూ గుర్తు వచ్చింది శేఖర్‌కు.

'బాగుంది' అన్నాడు ముక్తసరిగా.

'చాలమంది ప్రయాణీకులు దీన్ని సపోర్ట్ చేయడం లేదు కష్టాల పరంపర చెబుతున్నారు' అన్నాడు ఆయన.

'కొత్త పద్ధతి! మార్పు జనానికి ఇష్టం వుండదు. వాళ్ళ అంగీకారం దొరకటానికి చాల టైం పడుతుంది.'

'సామానుతో ప్రయాణం చేసే వాళ్ళకు యిబ్బంది వెయిట్ లగేజ్‌కుకూడా అరలేదు, హెవీ లగేజ్ వున్నవాళ్ళ గోల పరమాత్ముడికే తెలియాలి.'

'తక్కువ సామానుతో ఎక్కువ సౌకర్యంగ ప్రయాణం చేయండి—అని దాదాపు ముప్ఫయి సంవత్సరాల నుండి ప్రచారం చేశారు గదా– రైల్వేవాళ్ళు. ఈపరికి జనం యీ మార్పుకు సరిపడిపోయి వుంటారనుకున్నారు !'

'ఎంత తక్కువ సామాను అయినా– కొంత తప్పదు గదా! సూట్‌కేస్, చేతిసంచి, నీళ్ళసీసా .. పిల్లలతో ప్రయాణం చేస్తుంటే పాలసీసాల కిట్... యివన్నీ తప్పనిసరిగా వుండవలసిన సరంజామా కదండీ' అన్నాడు అతను.

'అవునవును' అన్నాడు శేఖర్ ఆయన చెప్పేది కాదంటే సంభాషణ హనుమంతుడి తోకలాగ యింకా పెరిగిపోతుందేమోనని భయపడిపోయి. ప్రయాణాలలో మనుషులతో పూసుకుని కలివిడిగా మాట్లాడడం, కొత్త పరిచయాలు చేసుకోవడం – పెంచుకోవడం శేఖర్‌కు అలవాటు లేదు. అయినా అతని ప్రమేయం లేకుండానే ప్రయాణాలన్నీ కులాసాగా ఎక్కువ ప్రయాస లేకుండా నడిచిపోతాయి.

'మద్రాసులో వుంటారా మీరు బెంగుళూరా ?' అనడిగాడు, ఎదురుప్రయాణీకుడు.

'మద్రాసేనండీ. పనిమీద బెంగుళూరు వెడుతున్నాను '

'అలాగాండీ! మాది మద్రాస్. వారం రోజులు వుందామని వెడుతున్నా బెంగుళూరుకు. మా తోడి అల్లుడు వున్నాడు అక్కడ.'

కొంతసేపు నిశ్శబ్దం.

తరువాత ఆయనే అన్నాడు 'ఇంకకొన్నాళ్ళకు రెండు బృందావనాలు వేస్తారుట! అటు యిటు కూడా! అప్పుడు ప్రయాణం మరింత హాయిగా వుంటుందేమో !'


'ఇప్పటికే బెంగుళూరు, మద్రాసు ట్విన్ సిటీస్ అనుకుంటున్నారు చాలమంది.'

'రాజకీయంగా ఎలా వున్నా– పరస్పర సంబంధ బాంధవ్యాలు, ఆఫీసు కార్యకలాపాలు, పరిశ్రమల దోహదం... యీ రెండూ నగరాలకు ఎక్కువ మద్రాసులో వున్న ప్రతి వాళ్ళకూ దాదాపు బెంగుళూరుతో పరిచయం వుంటుంది. అలాగే బెంగుళూరు వాళ్ళకు కూడా !'

'సాంస్కృతికంగా రెండూ దగ్గర భరత నాట్యం ట్రూప్స్, సంగీత కచేరి వాళ్ళు మదరాసు నుంచి బెంగుళూరుకు తరచుగా వెడుతూ వుంటారు ఇంజనీరింగ్ సంస్థలకు బ్రాంచీలు వున్నాయి గనే వాటి యజమానులకు వుద్యోగులకు రెండు చోట్లా బంధు బలగం వుంటుంది– సహజం '

'మద్రాసులోవున్న యువకులు చాలమంది తమ అత్తవారి ఊరు బెంగుళూరు అని చెబుతూ వుంటారు ' అంది ఆమె అప్పుడే వాళ్ళ సంభాషణలో ప్రవేశిస్తూ

శేఖర్ అంతవరకూ ఆమెను గమనించలేదు అంటే ఆమె అస్తిత్వాన్ని గుర్తించలేదని కాదు. స్త్రీలవైపు సూటిగా– తరుచుగా చూడడం సభ్యత కాదు గనుక తల అటువైపు తిప్పకుండా ప్రయత్నపూర్వకంగా తప్పించుకుంటూ వచ్చాడు యింతవరకూ. 'యువకులు – అత్తవారూ' అనడంతో ఒక్కసారుగా ఆమె ముఖం వైపు చూచాడు. ఆడవాళ్ళకు సిక్స్త్ సెన్స్ వుంటుందని చదివాడు శేఖర్– పుస్తకాలలో. ఆమెను



చూడడంతోటే యీ విషయం స్ఫురణకు వచ్చింది. కొంపతీసి యీమె కూడా ఆకోవకు చెందిందికాదుగదా! తను పెళ్ళిచూపులకు బెంగుళూరు వెడుతున్నాడని పసిగట్టిందా యేంటి? అనుకున్నాడు.

'అలా ఉలిక్కిపడ్డారేం? మీ అత్తవారి వూరు బెంగుళూరా?' అన్నాడు అతను.

శేఖర్ మళ్ళీ ఉలిక్కిపడి 'కాదండీ' అన్నాడు. అతని బుగ్గలు ఎర్రబడడం ఆమెకు స్పష్టంగా కనిపించింది

'ఇంకా పెళ్ళి కాలేదేమో. మీరేమిటి అంతా తెలిసినట్లు అడుగుతారు-' అంది ఆమె భర్తతో కాస్త కోపంగా.

శేఖర్‌కు యీమెకు సిక్స్త్ సెన్స్ వున్నదన్న విషయం రూఢి అయిపోయింది తను జాగ్రత్తపడకపోతే లాభంలేదనుకున్నాడు

'మీరు చెప్పిందే కరెక్టు!' అన్నాడు

'అయితే మీరు పెళ్ళికొడుకుల జాబితాలో వున్నారన్నమాట!'

శేఖర్ నవ్వి వూరుకున్నాడు.

'ఈ రోజుల్లో - కుర్రాళ్ళు ఉద్యోగంలో స్థిరపడి ఆర్థికంగా హంగు చిక్కితేగాని వివాహానికి వొప్పుకోవడంలేదు. నన్ను అడిగితే అదే మంచి పని అంటాను. మంచి బాధ్యత అయినపని. వెనకటి రోజుల్లో మీ ఆంధ్ర దేశం మంచి పెళ్ళిళ్ళయి సంసారం మొదలు పెట్టేవాళ్ళు కాలేజిచదువులకోసం మద్రాసులో భార్యలతో సహా కాపురం పెట్టటం నాకు తెలుసు' అన్నారాయన

తను యేమీ అనకపోతే యీ సంభాషణ యింకా పెళ్ళిళ్ళగురించి యింతదూరం పోతుందోనని భయపడ్డాడు శేఖర్.


ఏదో అబద్ధం చెప్పయినా విషయం మార్చకపోతే ప్రమాదంలో చిక్కుకుపోవడం తప్పదు.

'నాకింక యిద్దరు అన్నయ్యలూ, యిద్దరు చెల్లెళ్ళూ వున్నారండీ పెళ్ళి కావలసినవాళ్ళు. మరో అయిదు సంవత్సరాలదాకా నాకు ఆ ఆలోచన లేదనుకుంటాను' అన్నాడు గబగబ.

'అదృష్టవంతులు' అన్నాడు ఆయన. ఈ లోపల మీ సంపాదనతో జీవితానికి కావాలసినవన్నీ సేకరించుకోవచ్చును.'

శేఖర్ మరోమారు తాపీగా ఆమెవంక చూశాడు. వలభయ్యేళ్ళు దాటుతున్న మనిషి


పెండ్లి ముందు, తర్వాత



వ్యక్తిగత గుప్తరోగములకు శాస్త్రీయమైన చికిత్స. జీవితంలో ఆరోగ్యమునకు, సుఖమునకు ఉత్తరువు ఇవ్వబడును.

భారత ప్రఖ్యాతి సెక్స్ స్పెషలిస్టు

Dr. RAI (GOVT. REGD.)

ఉ. 9.00 నుండి 1 గం. వరకు — సా. 4 నుండి రాత్రి 9.30 వరకు

ఆదివారం సెలవు లేదు.

రాయ్ మెడికల్ హాల్

ESTD (1950)

అలంకార్ టాకీస్ ఎదురుగా, గాంధీనగర్

విజయవాడ-3. Ph: 74658

ప్రఖ్యాతి చెందిన!

ఖటావ్ మిల్లు వారి

★ 100% పాలియస్టర్ చీరలు

★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు

★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు

★ డ్రస్ మెటీరియల్సు, 2X2 రూబియాలాన్సు

★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు

విజయ షోరూమ్


ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్

J. D. హాస్పటల్ రోడ్డు

గవర్నరుపేట ........ విజయవాడ-2.

రూపానికి రూపం-గుణానికి గుణం!

PHILIPS



ఫిలిప్స్

వేలియంట్ 4 బ్యాండ్లు

• వుడ్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్

• స్లైడ్ కంట్రోల్స్

• క్రోమ్ పుష్ బటన్లు

• సులభంగా కరంటుకు మార్చుకోవచ్చు

రూ. 615

*సిఫారసు చేయబడిన వెల, ఎక్సైజ్ డ్యూటీతో సహా. స్థానిక పన్నులు అదనం.

ఫిలిప్స్

ఆడియోవిజన్, ప్రకాశంరోడ్, విజయవాడ—2. ఫోన్ నెం. 76369

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ______

విలాసము ______

______ PIN ______



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్

ఒకటి రెండుసార్లు చూడాలనిపించే ఆకారం ఆమెది- అనుకున్నాడు ముఖం మంచి వర్ఛస్సుతో నిండుగా వుంది

అయినా, ఆమెను చూస్తూ వుంటే మాంచి చలాకీ అయిన దంపతులు అనిపించింది. ఒకళ్ళకోసం ఒకళ్ళు - అన్నట్టుగా బాగా అర్థంచేసుకుని సజావయిన సంసారం నడుపుతున్న జంట- అనుకున్నాడు. శేఖరానికి యిలా స్వాప్నికంగా ఊహాలోకంలో యితరుల సుఖసంతోషాలను గురించి అంచనా వేసుకోవడం యిష్టమయిన ఊహ

రైలు యేదో స్టేషన్లో ఆగింది.

జనం కంపార్ట్మెంట్ నుంచి కిందకు దిగుతున్నారు ఎక్కేవాళ్ళు యెవరూ లేరు — యీ ద్వారం నుంచి. అందువల్ల యేమంత రద్దీ అనిపించలేదు

శేఖర్ కిందకు వెళ్ళాడు డబుల్ డెకర్ బేస్మెంట్లోకి భూగృహంలో ప్రవేశిస్తున్నట్టు వుంది

అక్కడ నుంచి ప్లాట్‌ఫారం వయిపు చూస్తే ఉరుకులు పరుగులు పెడుతున్న జన ప్రవాహం మీద పడబోతున్నట్టు అనిపించింది! వెలుతురు తక్కువ బెడ్డింగు సామానులకు చోటే లేదు.

రైలంతా బాగానే వుంది కాని- 'లగేజ్ రూం' ప్రత్యేకంగా యేర్పాటు చేసి అందరి సామాన్లు 'రీడింగ్ మెటీరియల్' తప్ప అక్కడ చేర్చి- మనుషులు హాయిగా ప్రయాణం చేయడానికి వీలు కల్పిస్తే బృందావనం ఎప్పటిలాగ సుఖ ప్రయాణానికి అనువయిన ట్రెయిన్‌గా వుండిపోతుంది— అనిపించింది శేఖర్‌కు.

అతను మళ్ళీ తన సీటుకు వచ్చి కూర్చునే టపటికి రైలు బయలుదేరింది.

ఆ దంపతులు మాట్లాడుకుంటున్నారు.

రహస్యాలు కాదు గాబోలు- పెద్దగానే వినిపిస్తున్నాయి వాళ్ళ మాటలు; శేఖర్ ఏమీ ప్రయత్నం చేయకుండానే వాళ్ళ సంభాషణ వినగలుగుతున్నాడు.

'మీ అక్కగారి కారు వస్తుందను కుంటాను స్టేషన్‌కు.'

'ఆ! సుమిత్ర తనే డ్రయివ్ చేసుకు వస్తుంది, చూస్తూ వుండండి.'

'అన్నట్టు మీ సుమిత్ర పెళ్ళియేమయింది?' శేఖరానికి అనిపించింది. యీ పెద్దమనిషికి యెంత సేపూ పెళ్ళిళ్ళగొడవ తప్ప యింకేం పట్టదా యేమిటని !

''చూస్తున్నారు !''

'ఇంకా ఎం. ఏ ఫస్టియర్‌లోనే వుంది గదూ ?'

- శేఖర్‌కు మనసులో యేదో కదలబారినట్టయింది యం ఏ ఫస్టియర్ సుమిత్ర !

'చదువు విషయం అంత పట్టింపు లేదు మా అక్కయ్యకు, బావగారికీ కూడా. మంచి సంబంధం దొరకడంతోటే పెళ్ళి చేసేయాలని చూస్తున్నారు, కాని సుమిత్రే పేచీ పెడతోందట !'

'యేమని ?'

'యేమిటో నాకూ వివరంగా తెలియదు సుమండీ ! కనుక్కుందాంగా వెళ్ళాక.

'పోనీ నీకు తెలిసినంతవరకు చెప్పు ... కాలక్షేపం అవాలిగా!'

'సుమిత్ర వాళ్ళ కాలేజిలో ఓ కుర్ర లెక్చరర్‌ను ప్రేమించిందట. వ్యవహారం పెళ్ళిదాకా వెళ్ళింది. కాని, బావగారూ...'

'కూడదన్నారా ?'

'లెక్చరర్ ఉద్యోగం యేమంత గొప్పది కాదని తటపటాయిస్తున్నారు కాస్తో కూస్తో కట్నం యివ్వాల స్తోమతు వున్నప్పుడు పెద్ద ఉద్యోగస్తుడని, భారీ ఆస్తిపాస్తులు వున్న వాడిని సంపాదించే అవకాశం వుందిగదా అని ఆయన ఊహ !'

'వేరే సంబంధాలు చూస్తున్నారా మరి ?'

'అవును.'

'మరి సుమిత్ర వూరుకుందా? ప్రేమ, గీమ అని అల్లరి చేయడంలా ?'

'చేయకేం చేస్తూనే వుందిట. ఆస్తిపాస్తులు- గొప్ప హోదా వున్న వరుడు తక్కువ కట్నంతో దొరికితే అలాగే చేసుకుంటుంది. తన చదువూ చక్కదనమే కట్నంగా వచ్చేవాడు ఉంటే- పాత ప్రేమ కథలన్నీ గుంటపెట్టి గంట వాయిస్తానని అక్కయ్యతో చెప్పిందిట !'

ఆయన ఆలోచనలో పడినట్టున్నాడు. ఎదురు ప్రశ్న యేమీ వేయలేదు

'ఈ చదువు పూర్తయే లోపల మరో మంచి సంబంధం దొరికితే సరేసరి. లేకపోతే ఆ లెక్చరర్ వుండనే వున్నాడు- అని మా అక్కయ్యగూడా సమాధానపడ్డానని వ్రాసింది మొన్న' అంది ఆమె

ప్రేమించి పక్కన పెట్టుకుంటే— ఎప్పటికయినా పనికి వస్తుందని- అన్నమాట! అయితే మీ సుమిత్ర మంచి గడుసు పిల్లే!'

శేఖర్‌కు మనసంతా వికలం అయిపోయింది.

బెంగుళూరు స్టేషన్లో రైలు ఆగీ ఆగడంతోటే, ద్వారం ముందు వి. ఐ పి. ఎడ్యర్‌టైజ్‌మెంట్ లాగ పేర్చిన సూట్ కేసులు, బ్రీఫ్‌కేసులు దాటుకుంటూ ప్లాట్‌ఫాంమీదకు దూకి బయటకు వెళి -టిక్కెట్ కౌంటర్ ముందు 'క్యూ'లో నిలబడ్డాడు; మదరాసుకు ముఖం పెట్టి

[ ఈ కథ వ్రాసిన తర్వాత రైల్వే వాళ్ళు 'డబుల్ డెకర్' విత్‌డ్రా చేసేసారు. అందుకని వాళ్ళకు అంకితం. ]

